# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : 27.11.2015
విజయవాడ

విజయనగరం జిల్లా భోగాపురం రైతుసంఘం నాయకులు జగన్‌మోహన్‌ను సాయంత్రం 6గం॥ల ప్రాంతంలో అక్రమంగా అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తీవ్రంగా ఖండిస్తున్నది. అక్రమంగా అరెస్టు చేసినవారిని తక్షణం విడుదల చేయాలి. నిర్భంద చర్యలు మానుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

రైతుసంఘం నాయకులు జగన్‌మోహన్ సంఘం పనిమీద వెళ్తున్నప్పుడు దారిగాచి పోలీసులు అరెస్టు చేశారు. ఎక్కడికి తీసుకెళ్ళింది, ఎక్కడ వుంచింది ఇంతవరకూ తెలియజేయలేదు. ఇది అత్యంత దారుణం. కుటుంబ సభ్యులు వారిగురించి ఆందోళన చెందుతున్నారు. ప్రజాసంఘాలు, రాజకీయపార్టీల కార్యకలాపాలను అడ్డుకోవడం, నిర్భందం ప్రయోగించడం పౌరుల ప్రజాస్వామిక హక్కులను కాలరాయడమే. ప్రభుత్వ ఈ చర్యలను లౌకిక ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి